మహనీయుడా.. వందనం


శంకరమ్మపేటలో అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరిస్తున్న ఆల


ఉప్పరిపల్లిలో..


అమరచింతలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ


కనిమెట్టలో..

సాక్షి, నెట్‌వర్క్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు బీరం హర్షవర్ధన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల మధ్య అంతరాలు తగ్గించేందుకు నిరంతరం కృషి చేశారని కొనియాడారు. అంబేడ్కర్ చూపిన బాటలో యువత నడిస్తే అద్భుత ఫలితాలు సాధించొచ్చని సూచించారు. ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని, దేశ అభివృద్ధికి పాటుపడడమే మనం మహనీయులకు ఇచ్చే అసలైన నివాళి అని తెలిపారు.

■ చదువుతోనే ఉన్నత స్థానం పొందవచ్చని అంబేడ్కర్ నిరూపించారని.. ఎన్నో అవమానాలకు గురై అనుకున్నది సాధించి రాజ్యాంగాన్ని రచించిన విశ్వమానవమూర్తి అంబేడ్కర్ అని జెడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి కొనియాడారు. శుక్రవారం వనపర్తిలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్‌తో పాటు అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ.. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని బడుగు, బలహీనవర్గాలకు న్యాయం చేసేలా రాజ్యాంగాన్ని రచించారని, ఆయన ఆశయ స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. అనంతరం అంబేడ్కర్ జీవిత చరిత్ర వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఆర్డీఓ పద్మావతి, ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారి నుషిత, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కుల సంఘాల నాయకులు కోళ్ల వెంకటేష్, నారాయణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

■ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి బీజేపీ, సీఐటీయూ, కేవీపీఎస్, టీడీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బి.కృష్ణ, పుట్ట ఆంజనేయులు, రాధాకృష్ణ, బి.రాములు, అశోక్, ఆర్.వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

■ వనపర్తిలోని డీసీసీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నాయకులు, అంబేడ్కర్ చౌరస్తాలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు. గ్రంథాలయ చైర్మన్ లక్ష్మయ్య ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయంలో, టీజేఏసీ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆర్టీసీ డిపో ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో, అంబేడ్కర్ చౌక్‌లో ముస్లిం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బ్రహ్మం, రాధాకృష్ణ, డీసీసీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, సత్యారెడ్డి, కిరణ్‌కుమార్, లైబ్రేరియన్ శ్రీనివాసులు, ప్రజావాగ్గేయకారుడు రాజారామ్‌ప్రకాశ్, కవి గిరిరాజాచారి తదితరులు పాల్గొన్నారు.


వనపర్తిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మిషన్ భీమ్ ఆర్మీ, ముస్లిం ఆర్గనైజేషన్ సభ్యులు

■ చిన్నంబావి మండలంలోని కాలూరు గ్రామంలో ఎంపీటీసీ వద్ద రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకట్రమణమ్మ, శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

■ మదనాపురం మండలంలోని శంకరమ్మపేట, కొత్తపల్లి గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాలను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు.

■ పాన్‌గల్ మండల కేంద్రలో ప్రజా సంఘాలు, ఎమ్మార్పీఎస్, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి, వెంకటయ్యనాయుడు, రాము యాదవ్, రాము, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.


పామిరెడ్డిపల్లిలో..

■ గోపాల్‌పేట మండల కేంద్రంలో ఎంపీపీ సంధ్య, జెడ్పీటీసీ భార్గవి, అన్ని పార్టీలకు చెందిన నాయకులు అంబేడ్కర్ విగ్రహం ఎదుట కేక్ కట్‌చేసి స్వీట్లు పంచుకున్నారు.


వనపర్తిలో బీజేపీ ఆధ్వర్యంలో..


నాగసానిపల్లిలో..

■ కొత్తకోట చౌరస్తాలో గల అంబేడ్కర్ విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుంతమౌనిక, గుంత మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

■ పెద్దమందడిలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో ఎంపీపీ మేఘారెడ్డి, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంధ్య, ఎంపీడీఓ అఫ్జల్, ఆర్ఐ తిరుపతయ్య, వెంకటస్వామి, సత్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

■ అమరచింత, ఆత్మకూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో అంబేడ్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్లు మంగమ్మ, గాయత్రి, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కమిషనర్లు మహమ్మద్ ఖాజా, రమేష్, ఎంపీడీఓ జ్యోతి, వెంకటేశ్వర్లు, తహసీల్దార్ చాంద్‌పాషా, సింధూజ, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆయూబ్ ఖాన్, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, మార్కెట్ చైర్మన్ ఎస్‌ఏ రాజు తదితరులు పాల్గొన్నారు.

■ శ్రీరంగాపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, మండలంలోని నాగసానిపల్లి, జానంపేటలో సర్పంచ్‌లు ఆంజనేయులు, వెంకటేశ్వర్ రెడ్డి అంబేడ్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళుర్పించారు.

■ ఖిల్లాఘనపురం మండల కేంద్రంతో సోళీపురం, ఉప్పరిపల్లి, అల్లమాయపల్లిలో అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాల వద్ద నాయకులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణానాయక్, జెడ్పీటీసీ సభ్యుడు సామ్యానాయక్, సింగిల్ విండో చైర్మన్ మురళీధర్‌రెడ్డి, రాళ్ల కృష్ణయ్య, సర్పంచులు వెంకటరమణ, కృష్ణవేణి, ఎంపీడీఓ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

■ పెబ్బేరు పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి, ఎంపీపీ ఆవుల శైలజ, జెడ్పీటీసీ పద్మ, కాంగ్రెస్ నాయకులు విజవర్ధన్‌రెడ్డి, అక్కి సుశీల, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


పెబ్బేరులో..


కమాలోద్దీన్‌పూర్‌లో..


పాన్‌గల్ తహసీల్దార్ కార్యాలయంలో..


సోళీపురంలో..


అమరచింతలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో..


వనపర్తిలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయం వద్ద..


గోపాల్‌పేటలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


పెద్దమందడి తహసీల్దార్ కార్యాలయంలో..


పాన్‌గల్‌లో బీజేపీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రావు

క్లుప్తంగా

వ్యాసరచన పోటీలో విద్యార్థికి బహుమతి



చిన్నంబావి: బాబా సాహెబ్ అంబేడ్కర్ జీవిత చరిత్రకు సంబంధించిన వ్యాసరచన పోటీల్లో కొప్పునూరు హైస్కూల్ విద్యార్థులకు మండల స్థాయి మొదటి, ద్వితీయ బహుమతులు లభించాయి. ఈ బహుమతులను కొప్పునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థి తగరం భరతసింహ, ఎండీ రిజ్వాన్‌లకు వనపర్తి జిల్లా కేంద్రంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, విద్యాశాఖ అధికారుల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

'శీల శిఖరం' పుస్తకావిష్కరణ



వనపర్తి క్రైం: జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో శుక్రవారం అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్, ప్రొఫెసర్ రంగారావు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బొర్రా గోవర్ధన్ రచించిన 'శీల శిఖరం' పుస్తకాన్ని వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు రాజ్‌కుమార్, ప్రభాకర్, హరీష్, నవీన్‌కుమార్, మెడికో సోషల్ వర్కర్ బండారు శ్రీనివాసులు, సిబ్బంది ఇబ్రహీం, రాజేందర్, ఉమాపతిగౌడ్ తదితరులు ఉన్నారు.

కౌన్సిలర్ ఔదార్యం.. ఫ్రీజర్ వితరణ



అమరచింత: ఆత్మకూర్ పట్టణంలో నిరుపేదలు చనిపోతే మృతదేహాలను ఉంచడానికి కౌన్సిలర్ పోషన్న తన సొంత డబ్బులతో ఫ్రీజర్‌ను కొనుగోలు చేసి మున్సిపాలిటీకి వితరణ చేశారు. తన వార్డు ప్రజలతో పాటు పట్టణంలోని ప్రతి ఒక్కరికీ దీనిని వినియోగించుకునే విధంగా మున్సిపాలిటీకి అందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి, వైస్ చైర్మన్ విజయ భాస్కర్, మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, వీరేశలింగం, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ దుస్తుల పంపిణీ



అడ్డాకుల: మూసాపేట మండలం జానంపేటలో నిరుపేద ముస్లింలకు రంజాన్ పండుగను పురస్కరించుకుని దుస్తులను పంపిణీ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక మసీదులో ప్రార్థనల అనంతరం నిరుపేదలకు ప్రభుత్వం ద్వారా మంజూరైన రంజాన్ దుస్తులను మండల కోఆప్షన్ సభ్యుడు మదీనా జమీర్ అందజేశారు. కార్యక్రమంలో సత్తార్, డాక్టర్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని వల్లూరు గ్రామానికి చెందిన పార్వతమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువజన నాయకుడు ఆర్ కిశోర్ వల్లూరుకు చేరుకొని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు నాగన్న, రత్నం, శ్రీను, వెంకట్రాములు, ముని, ప్రభాకర్, గోపాల్, తదితరులు ఉన్నారు.

ముస్లింకు పండ్లు పంపిణీ

జడ్చర్ల: రంజాన్ పండుగను పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని అన్ని మసీదులలో పండ్లు పంపిణీ చేశారు. ప్రతి ఏడాది రంజాన్ సందర్భంగా పండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ ఏడాది కూడా పండ్లు పంపిణీ చేసినట్లు ముడా డైరెక్టర్ ఇమ్ము తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ దానీష్, మాలిక్ , మసియొద్దీన్ పాల్గొన్నారు.

నాగల్‌కడ్మూర్‌లో రక్తదాన శిబిరం


రక్తదానం చేస్తున్న నాయకులు

అమరచింత: మండలంలోని నాగల్‌కడ్మూర్‌లో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మేర్వరాజు పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమన్నారు. మహానుభావుడి జయంతి రోజున పార్టీ పరంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కుర్వ హరీశ్, ప్రధాన కార్యదర్శి రంజిత్‌రెడ్డి, దళిత మోర్చా అధ్యక్షుడు వెంకటేష్, శివ, మహేష్, వేంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మూలమళ్లలో..

అమరచింత: ఆత్మకూర్ మండలంలోని మూలమళ్లలో శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురష్కరించుకొని వివేకానంద సేవా సమితి, అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రశాంతిరాజు, ఎంపీటీసీ శ్యామల, పంచాయతీ కార్యదర్శి యశోద, మార్కెట్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు అనిల్‌కుమార్, శివ, శ్రీను, ప్రభాకర్, వెంకట్రాములు, ఎల్లప్ప, మహేందర్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సహదేవ్, బాలకిష్టన్న, దేవదాస్, సుదాకర్, ఆదాం, రాజు, శేఖర్, ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



పెబ్బేరు రూరల్: సీఎం సహాయనిధి చెక్కులను శుక్రవారం వనపర్తి క్యాంపు కార్యాలయంలో వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి పంపిణీ చేశారు. శ్రీరంగాపురంలోని నాగరాలకు చెందిన వంగూరి ముత్యాల్‌రెడ్డికి రూ.22,500, దొడ్డి వెంకటస్వామికి రూ.22 వేలు, స్వామికి రూ.60 వేలు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో రాధాకృష్ణ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు అందజేత

కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలంలోని మనిగిళ్లకు చెందిన భరత్‌కుమార్‌కు రూ.30వేలు, బోయ కృష్ణకు రూ.60వేల సీఎం సహాయనిధి చెక్కులను మంత్రి నిరంజన్‌రెడ్డి పంపిణీ చేశారు. అదేవిధంగా పలువురికి కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు.

హైదరాబాద్‌కు తరలిన నాయకులు


ఆత్మకూర్‌లో జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న అధికారులు

అమరచింత: హైదరాబాద్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొనేందుకు ఆత్మకూర్, అమరచింత మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, దళిత సంఘాల నాయకులు తరలివెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, తహసీల్దార్ సింధూజ, చైర్‌పర్సన్ గాయత్రి, సింగిల్ విండో చైర్మన్ గాడి కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ డాక్టర్ శ్రీధర్‌గౌడ్ ఉన్నారు.

పాన్‌గల్: హైదరాబాద్‌లో అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని తిలకించేందుకు శుక్రవారం మండలం నుంచి అధికారులు, సమాఖ్య సభ్యులు ప్రత్యేక ఆర్టీసీ బస్సులో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఏసయ్య, ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం సక్రూనాయక్, సమాఖ్య సభ్యులు ఉన్నారు.

చలివేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే


చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీరం

కొల్లాపూర్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రజావికాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఆర్టీసీ ప్రయాణికులకు ఆయన నీటిని అందించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిజ్జ దశరథం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. చలివేంద్రాలు ఏర్పాటు చేసిన కలమంద శేఖర్, బిజ్జ దశరథంను ఆయన అభినందించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు నరేందర్ రెడ్డి, కాటం జంబులయ్య, గాలియాదవ్, జాఫర్, చంద్రశేఖరాచారి, వేణు, శ్రీను తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత



అడ్డాకుల: మండలంలోని కందూర్‌కు చెందిన 12మంది నిరుపేదలకు పింఛన్లు మంజూరు కాకపోవడంతో జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి బాసటగా నిలిచారు. గ్రామానికి చెందిన శాంతమ్మ, జములమ్మ, బాలకిష్టమ్మ, పెద్దింటి నారాయణ, ఆకుల రాములు, జెల్లి సాయమ్మ, జంగం మణెమ్మ, అప్పన్నపల్లి లక్ష్మి, రాములు, రామచంద్రి, నారాయణ, బాలకిష్టయ్యలకు పింఛన్ మంజూరు కాకపోవడంతో శుక్రవారం జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి వారికి అండగా నిలిచారు. ఒక్కొక్కరికి నెలకు రూ.వెయ్యి చొప్పున ఆర్థికసాయం చేస్తానని ముందుకు వచ్చి రూ.12వేలను వారికి అందజేశారు. వారందరికీ పింఛన్లు మంజూరయ్యే వరకు ప్రతి నెలా ఆర్థిక సాయం అందజేస్తానని జెడ్పీటీసీ ప్రకటించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీకాంత్, పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ రమేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

'బీజేపీతోనే బీసీలకు న్యాయం'



ఖిల్లాఘనపురం: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుందని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి కృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని సోళీపురంలో పల్లెపల్లెకు ఓబీసీ.. ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. స్థానిక పార్టీ నాయకులతో కలిసి ఇల్లిల్లూ తిరుగుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఓబీసీలకు అమలుచేస్తున్న పథకాల కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మోదీ ప్రధానమంత్రి అయ్యాక ఓబీసీల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేశారన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వడం మరిచిందని.. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బీసీలను అణిచివేస్తోందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బీసీలంతా ఏకమై బీజేపీని అధికారంలోకి తీసుకొస్తేనే న్యాయం జరుగుతుందన్నారు. అనంతరం అంబేడ్కర్ జయంతి సందర్భంగా గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నవీన్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ఆశన్న, మండల, గ్రామస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.